# చంపుడు గుడి

11 మరియు 15 వ శతాబ్దాల మధ్య, శివసాయుజ్యాన్ని పొందటానికి, విశేషించి శైవులు తమ భక్త్యావేశాలను ప్రజలకి తెలియచెప్పటానికి ఈ చంపుడు గుడులలో (భైరవుని గుడి) తమ శిరస్సు ఖండించుకుని బలి అయిపోతూ ఉండేవారు అట.అప్పటి కాలంలో ఈ బలి సమర్పణ కార్యక్రమం ప్రజాదరణ పొందింది అని కొందరు కాకతీయ రెడ్డి ప్రభువుల కాలం నాటి కొన్ని శాసనాల వల్ల తెలుస్తున్నది అని చరిత్రకారులు చెపుతున్నారు.

అనవేమారెడ్డి వంటి రాజులు, ఈ చంపుడు గుడి బలి సమర్పణ కార్యక్రమానికి కొన్ని ప్రత్యేక యేర్పాట్లు చేసేవారు అని తెలుస్తోంది. అందుకు ఉదాహరణ శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి వారి దేవాలయం ఆవరణలో ఉన్న "వీర శిరోమంటపము" అనే శిలా మంటపం. దీనిని అనవేమారెడ్డి ఈ బలి కార్యక్రమాల కొరకే నిర్మింపచేసినట్లు ప్రజలు అనుకుంటూ ఉంటారు.

తప్పులు ఏవన్నా ఉంటే సహృదయంతో సరిదిద్దమని విన్నపము

మీ వంశీ

Keywords: champuDu guDi, bhairavuni guDi, SrISailam, SilA manTapam, anavEmA reDDi, ana vEmA redid, kAkatIya reDDi rAjulu.



PDF created with pdfFactory trial version www.pdffactory.com